నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం,7 ఫిబ్రవరి 2025

గుండుపోటు బాధితులకు అందుబాటులో ఇంజక్షన్

- జిల్లా కలెక్టర్ షణ్మోహన్

కాకినాడ,మేజర్న్యూస్ : గుండెపోటు బాధితులకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యవసర వైద్యం అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.గుండెపోటు లక్షణాలపై ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో రూపొందించిన గోడపత్రికను గురువారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జిల్లా వైద్యశాల సమన్వయకర్త (డీసీఎచ్ఎస్) డా.ఎన్.స్వప్నతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుని ఏరియా ఆసుపత్రితో పాటు జిల్లాలో ఉన్న తొమ్మిది సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో గుండెపోటు బాధితులకు అందించే ఇంజక్షన్ అందుబాటులో ఉందన్నారు. గుండె నొప్పి గురైన వారికి హబ్ అండ్ స్ట్రోక్ విధానంలో రూ.40 వేల ఖరీదైన ఇంజక్షన్‌ను ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు గుండె నొప్పికి గురైన 82 మందికి ఈ ఇంజక్షన్ అందించామని జిల్లా కలెక్టర్ తెలిపారు. గుండె నొప్పికి గురయ్యేవారు తొలి గంట సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అందించాల్సిన వైద్య సేవలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఈ సందర్భంగా కోరారు.

ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగు నిర్మూలన కార్యక్రమాన్ని

పటిష్టవంతంగా అమలు చెయ్యాలి

- జాతీయ అందత్వ నివారణ కార్యక్రమం క్రింద విద్యార్థులను ఉచిత కళ్ళజోళ్ల పంపిణీను కార్యక్రమాన్ని ప్రారంభించాం

- నులిపురుగుల నివారణ గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

రాజమహేంద్రవరం, మేజర్న్యూస్ : ఆరోగ్యవంతమైన పిల్లల జీవన విధానంలో భాగంగా నులిపురుగు నిర్మూలన కార్యక్రమాన్ని పటిష్టవంతంగా అమలు చేయ్యాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. గురువారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశం మందిరంలో రాష్ట్రీయ బలస్వస్థ్య కార్యక్రమంలో భాగంగా నులి పురుగుల నివారణ గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమం కిందకళ్లజోళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ ఫిబ్రవరి 10వ తేదీన జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవంమాప్-అప్‌డే నిర్వహిస్తూన్నట్లు చెప్పారు. దేశంలోని ప్రతి బిడ్డను నులిపురుగుల బారిన పడకుండా నివారణ చర్యలు ద్వారా నులి పురుగుల రహితంగా సమాజాన్ని తీర్చిదిద్దాలని, ఆ దిశలో మార్పుకు భారత ప్రభుత్వ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ద్వారా ఫిబ్రవరి 10 వతేది 17 తేదీల్లో నులిపురుగునివారణ మాత్రలుఅందజేయడం జరుగుతుంద న్నారు. పిల్లలకు చేరువయ్యే అతిపెద్ద ప్రజారోగ్య కార్యక్రమాలలో ఇది ఒకటిఅని అన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల వారు మరియు ప్రజల సహకారంతో వందశాతం లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు గల వారికి 10.02.2025న ఒకే మోతాదులో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని భారీ స్థాయిలో నిర్వహించాలని 10.2.2025 న ఒక మోతాదు మరియు 17.02.2025న ఒకే మోతాదు అందించడం ద్వారా మాప్ అప్ డేని నిర్వహించాలని తెలియ చేశారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కే వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ 1-19 సంవత్సరాలగలపిల్లలద్వారామాత్రలుతీసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని1556 అంగన్‌వాడీ కేంద్రాలు, 1578 ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు, ఇందులో బడి మానేసిన పిల్లలతో సహా 1 నుండి 19సంవత్సరాలలోపు 4,30,339 మంది విద్యార్థులు ఉన్నారని లక్ష్యాన్ని సాధించే దిశగాఅందరికీ అల్బెండజోల్ అందిస్తామ్మన్నారు.టాబ్లెట్ మింగే పిల్లలకు తీవ్ర అనారోగ్యం ఉన్నప్పుడు వారికి వేయరాదని, ఖాళీ కడుపుతో తీసుకో కకూడన్నారు.భోజనం చేసిన మందులు తీసుకోవలసి ఉంటుందన్నారు. మండల స్థాయి బృందంలో మెడికల్ ఆఫీసర్,మండల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, సంబంధిత మండల అధికారులుకార్యక్రమాన్ని సమన్వయం చేసేందుకు డివిజనల్‌స్థాయిమానిటర్లను నియమించడం జరిగిందన్నారు

.అనంతరం జాతీయ అందత్వ నివారణ కార్యక్రమం క్రింద జిల్లాలో 2024 ఆగష్టు నుంచి డిసెంబర్ మధ్య 18 సంవత్సరాల వయస్సుగల విద్యార్థులను స్క్రీనింగ్ చేయడం ద్వారా 3500 మంది కంటి సమస్యలున్న వారిని గుర్తించి వీరికి ఉచిత కళ్ళజోళ్ల పంపిణీను కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో డిఎంహెచ్‌వో డా కే.వెంకటేశ్వర రావు, డిఎల్‌డిఓ డా.ఎన్.వసుంధర, పిడి ఐసిడిఎస్ అధికారి కె.విజయ కుమారి, జిల్లా ఆర్‌బిఎస్‌కే ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హరిచంద్ర ప్రసాద్, డాక్టర్ రాజీవ్ , డాక్టర్ అభిషేక్, ఆర్ఐఓఎన్ ఎస్‌వివిఎల్ నరసింహం, డిఈఓ వాసుదేవరావు,డిఎస్‌టిఇఓ కె.ఎన్.జ్యోతి కంటి వెలుగు ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.లావణ్య, ఇతర ప్రోగ్రామ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థిని అఖండ మెజారిటీతో గెలిపించండి

- కూటమి సమావేశం

కాకినాడ, మేజర్ న్యూస్ : గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయములో ఉభయ గోదావరి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలిపే లక్ష్యంగా పని చెయ్యాలని కాకినాడ సిటీ శాసనసభ్యుడు వనమాడి కొండబాబు ఆధ్వర్యములో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయములో కూటమి నాయకులు సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఛైర్మన్ తోట సుధీర్, ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరబత్తుల రాజశేఖరం, బీజేపీ నాయకులు గట్టి సత్యనారాయణ, కాకినాడ సిటీ ఎన్నికల పార్టీ పరిశీలకులు అల్లాడ స్వామినాయుడు, కాకినాడ సిటీ టీడీపీ పరిశీలకులు దేశంశెట్టి లక్ష్మీనారాయణ హాజరయ్యారు, ఈ సమావేశంలో ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ కూటమి నాయకులకు సలహాలు సూచనలు ఇవ్వడమే కాకుండా రాజశేఖరం గెలుపే లక్ష్యంగా కూటమి నాయకులు కార్యకర్తలు విజ్ఞులయిన పట్టభద్రులు ప్రతీ ఒక్కరూ కృషి చేసి రాజశేఖరం కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించికోవాలని, సకలజనుల శ్రేయస్సు ధ్యేయంగా పనిచేసే ఎన్డీయే కూటమి సత్తా చాటుకోవాలని పిలుపునిచ్చారు.. ఈ సమావేశములో బీజేపీ నాయకులు చెక్క రమేష్, గొల్లపల్లి శివ, గాలిదేవర శేఖర్, జి.భాగ్యలక్ష్మి, వై.రామకృష్ణ, డి.వీరేంద్ర, జనసేన నాయకులు అడబాల సత్యనారాయణ, డి.సత్య ప్రసాద్, నీలపల్లి కామరాజు, పాలిక శివ, టీడీపీ నాయకులు, టౌన్ పార్టీ అధ్యక్షులు మల్లిపూడి వీరు, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ ఒమ్మి బాలాజీ, తుమ్మల రమేష్, బచ్చు శేఖర్, తాజుద్దీన్, గదుల సాయిబాబా, పలివెల రవి తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ బీచ్‌ను ఆహ్లాదంగా తీర్చిదిద్దుతాం

- జిల్లా కలెక్టర్

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణ అందించేలా కాకినాడ బీచ్‌ను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. గురువారం కాకినాడ రూరల్ మండలం వాకలపూడి వద్ద ఉన్న బీచ్‌ను జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. రెవిన్యూ, పంచాయతీ, జిల్లా పరిషత్, కుడా, జిల్లా పరిషత్, ఇతర శాఖల ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. బీచ్ పరిశుభ్రతకు చేపడుతున్న చర్యలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. బీచ్ క్లీనింగ్, భవిష్యత్తులో చేపట్టబోయే నూతన ప్రాజెక్టుల ఏర్పాటు వివరాలు అధికారులతో చర్చించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ చుట్టుపక్కల ప్రాంతాల నుంచి బీచ్‌కు వచ్చే సందర్శకులకు ఆహ్లాదకరమైన, అనువైన వాతావరణం కల్పించాలన్నారు. బీచ్ పార్క్‌కు వచ్చే సందర్శకులకు ఎటువంటి అసౌకర్యం కలగకు ండా బీచ్ ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు పరిశుభ్రంగా ఉండేలా అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. పర్యావరణానికి అధిక ప్రాధాన్యత ఇచ్చేలా అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. ప్రధానంగా భవిష్యత్తులో బీచ్ పార్క్ ను మరింత అభివృద్ధి చేసేందుకు చేపట్టబోయే నూతన ప్రాజెక్టు అనువైన ప్రదేశాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ ఆర్డీవో ఎస్.మల్లిబాబు, కాకినాడ స్మార్టు సిటీ, కుడా ఇంజనీరింగ్ అధికారులు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వెట్టిచాకిరి కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో మానవ రవాణా మరియు వెట్టిచాకిరి కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డి ఎల్ ఎస్ ఏ, కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. గౌరవనీయ హైకోర్టు ఆదేశముల మేరకు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయాధికారి గంధం సునీత అన్నారు. కరోనా సమయంలో చనిపోయిన తల్లిదండ్రుల పిల్లలకు చెక్కు రూపంలో నష్టపరిహారం అందజేయడం జరిగిందన్నారు. కరోనా సమయంలో చనిపోయిన వారి నష్టపరిహార నిమిత్తం హైకోర్టులో అప్పులు చేసుకున్న వారికి సుమారు 60 లక్షల రూపాయలు వరకు నష్టపరిహారం అందజేయడం జరిగిందన్నారు. ప్రజలకు పథకాలు మరియు చట్టాలపై అవగాహన కలిగే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రాజ్యాంగం మనకు హక్కులతో పాటు కొన్ని విధులను కూడా నిర్దేశించడం జరిగిందని తెలిపారు. ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించి సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. సంవత్సరాల వయసు కలిగిన బాలబాలికలచే పనిచేయించడం చట్టరీత్యా నేరమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత అన్నారు. వారు తప్పనిసరిగా చదువుకునే విధంగా చట్టాలు ఉన్నాయని ఇది రాజ్యాంగంలో పొందుపరచబడి ఉన్నదని ఆమె గుర్తు చేశారు. చిన్నపిల్లల చేత ఎవరైనా పనిచేస్తున్నట్లు తమకు సమాచారం అందిన వెంటనే తనిఖీలు నిర్వహించి అట్టివారిని చట్టపరకారం శిక్షించడం జరుగుతుందని ఆమె అన్నారు. చిన్నారులు అభ్యసించుటకు ప్రభుత్వ పాఠశాలల్లో అనేక మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాల్సినదిగా ఆమె తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో చదువుకున్న ఎంతోమంది ఉన్నత స్థాయిలో ఉన్నారని ఆమె అన్నారు. కార్మిక శాఖ సహాయ కార్మిక కమీషనర్ బి ఎస్ ఎం వలీ మాట్లాడుతూ, నేడు సమాజంలో వెట్టి చాకిరీ కార్మిక వ్యవస్థ ఉందని, దీనిని పూర్తిగా నిర్మూలించడం జరిగిందన్నారు. కార్మిక చట్టాలను అవగాహన చేసుకొవాలని, ఎట్టి పరిస్థితుల్లో వెట్టి చాకిరీ వ్యవస్థను అరికట్టాలని కోరారు. ఇందుకు సంబంధించిన సమాచారాన్ని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా స్త్రీ శిశు సంక్షేమ అధికారి కే. విజయ కుమారి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కే ఎన్ జ్యోతి , జిల్లా ప్రజా రవాణా అధికారి కే షెర్మిలా అశోక్, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా వెట్టి చాకిరి కార్మిక వ్యవస్థ నిర్మూలన దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

ప్రమాద ప్రదేశాలలో భద్రతా చర్యలు

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతాల్లో రాకపోకలు సాగించే ప్రయాణీకులు, వాహన చోదకులు, మోటారు వాహనాల సిబ్బంది భద్రతా చర్యలు పాటించాలని రంపచోడవరం ఎస్ఐ వెంకటరావు విజ్ఞప్తి చేశారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ సూచనల మేరకు రంపచోడవరం డిఎస్పీ జి.సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో రంపచోడవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ ఎస్ఐ వెంకట్రావు రంపచోడవరం - గోకవరం ప్రధాన రహదారిపై ప్రమాదాలు నివారణ కు చర్యలు తీసుకున్నారు. రంపచోడవరం మండలం పరిధిలోని సీతపల్లి పునరావాస కాలనీ సమీపంలోని ప్రమాదకర మలుపు వద్ద రక్షణ చర్యలు చేపట్టారు. బాపనమ్మ అమ్మవారి ఆలయం సీతపల్లి పునరావాస కాలనీ మధ్య మలుపులో తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో యాక్సిడెంట్ స్పాట్‌గా గుర్తించి భద్రతా ఏర్పాట్లు చేశారు. ప్రధాన రహదారిపై ప్రమాదాలు నివారించాలనే ఉద్దేశంతో తెల్ల ఇసుక నింపిన డ్రమ్స్ కు రేడియం స్టిక్కర్లు అతికించి ఒక క్రమ పద్ధతిలో ఏర్పాటు చేయడం జరిగింది. దీనివలన వాహనాల వేగం తగ్గి ప్రమాదాలు అరికట్టే అవకాశం ఉందని, ప్రజలు ముఖ్యంగా వాహన చోదకులు దీన్ని గమనించాలని ఎస్ఐ వెంకటరావు విజ్ఞప్తి చేశారు.

తూర్పు, పశ్చిమ గోదావరి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల

పోలింగ్ ప్రక్రియను సజావుగా ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించాలి

- ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలి

- డిఆర్ఓ, సహాయ ఎన్నికల అధికారి టి. సీతారామమూర్తి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ఫిబ్రవరి 27 వ తేదీన నిర్వహించనున్న తూర్పు, పశ్చిమ గోదావరి ద్వై వార్షిక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియను సజావుగా ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు నోడల్ అధికారులు ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలు మేరకు పనిచేయాలని డిఆర్ఓ , సహాయ ఎన్నికల అధికారి టి. సీతారామమూర్తి, సూచించారు. గురువారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ ఛాంబర్లో తూర్పు, పశ్చిమ గోదావరి ద్వై వార్షిక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ముందుస్తూ ఏర్పాట్ల ప్రక్రియపై నోడల్ అధికారులతో జిల్లా రెవిన్యూ అధికారి టి. సీతారామమూర్తి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 27 న పోలింగ్ కు సంబంధించి ప్రస్తుత తూర్పు గోదావరి జిల్లాలో 92 పోలింగు కేంద్రాల పరిధిలో 63,441 మంది ఓటర్లు గా నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 750 నుంచి 1000 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఏర్పాట్లు చేశామని సీతారామ మూర్తి తెలిపారు. ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునే ఏర్పాట్లు చెయ్యడం జరిగిందని పేర్కొన్నారు. తూర్పు, పశ్చిమ గోదావరి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి విధులు నిర్వహించే అధికారులు ఎన్నికల ప్రవర్తన నియమావళికి అనుగుణంగా సజావుగా నిర్వహించాలన్నారు. పోలింగ్ ప్రక్రియ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి జిల్లాలో 23 మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ బృందాలు, 6 ఎస్ ఎస్ టి బృందాలను నియమించమన్నారు. పిఓ,ఏపిఓలకు, ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ మౌలిక సదుపాయాలను కల్పించడం జరిగిందని, త్రాగునీరు, విద్యుత్ , షామియానాలు, ర్యాంపులు, టాయిలెట్, టెలిఫోన్, తదితర వసతులను కల్పించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కేఆర్ ఆర్ సి ఎస్డీసీ డి భాస్కర్, జిల్లా పౌర సంబంధాల అధికారి ఐ కాసయ్య, జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్, డిఆర్ డిఏ పీడీ ఎస్వీవీఏస్ మూర్తి, డి ఎల్ డి ఓ పీ. వీణా దేవి, మాస్టర్ ట్రైనీలు వక్కలంక త్రినాధకుమార్, రేఖ, రాము, రాజు, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పంచాయతీరాజ్

గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షురాలిగా

- డి.శ్రీలలిత ఏకగ్రీవంగా ఎన్నిక

- పలువురు అధికారులు, పంచాయతీ సెక్రటరీలు అభినందన

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ గెజెటెడ్ అధికారుల సంఘం కాకినాడ జిల్లా శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక కాకినాడలో జరిగింది. నూతన కార్యావర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. దీనిలో భాగంగా సంఘం అధ్యక్షురాలిగా పెద్దాపురం ఎంపిడిఓ డి.శ్రీలలితను జిల్లాలోని ఎంపిడిఓలందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షురాలిగా ఎన్నికైన ఎంపిడిఓ శ్రీలలితను గురువారం పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయంలో కార్యా లయ సూపరింటెండెంట్ సత్యనారాయణమూర్తి, ఇఓ & పిఆర్‌డి బి.వి.రమణ, పంచాయతీ సెక్రటరీలు నక్కా సత్యనారాయణమూర్తి, డి.సత్యనారాయణరెడ్డి, త్సలికి దొరబాబు, ఫణికుమార్, వి.శ్రీనివాసరావు, గుడాల ప్రసాద్, అన్నపూర్ణ, కళావతి, భార్గవ్, ఈశ్వరరావు, సిబ్బంది సుధాకర్, మహేష్, టైపిస్ట్ రాజు, రోజా, లీల, సుశీల, పలువురు ఆమెను మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందించినవారిలో ఉన్నారు.

8న కుంభమేళాకు ప్రత్యేక రైలు

- ఫలించిన కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృషి

- హర్షం వ్యక్తం చేస్తున్న భక్తులు

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ప్రత్యేక కృషితో రైల్వే శాఖ కాకినాడ నుండి కుంభమేళాకు మరో ప్రత్యేక రైలును ఏర్పాటు చేసింది. జనవరి 13 నుండి ఫిబ్రవరి 26 వరకు ఉత్తరప్రదేశ్‌లో ప్రయాగ్ రాజ్ వద్ద ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న మహా కుంభమేళాకు హాజరయ్యేందుకు గతంలో రైల్వే శాఖ ఫిబ్రవరి 20న కాకినాడ నుండి ప్రయోగరాజ్‌కు ఏసీ బోగీలతో ప్రత్యేక రైలు ఏర్పాటు చేసింది. అయితే భక్తుల నుండి వస్తున్న డిమాండ్ దృష్టి ఉంచుకుని సామాన్యులకు సైతం అందుబాటులో ఉండే విధంగా ఏసీతోపాటు స్లీపర్ క్లాస్ బోగీలతో అదనంగా మరో ప్రత్యేక రైలు ఏర్పాటు చేయాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ జనవరి 20న కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు లేఖ రాశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర రైల్వే శాఖ ఫిబ్రవరి 8న మరో అదనపు రైలును ఏర్పాటు చేసింది. 07095 నెంబర్ తో కాకినాడలో ఫిబ్రవరి 8న మధ్యాహ్నం 2.30 గం. బయలుదేరే ప్రత్యేక రైలు రెండు రోజుల తర్వాత ప్రయాగ్ రాజ్ కు చేరుకోనుంది.

ఈ సందర్భంగా భక్తుల డిమాండ్ దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక రైలు ఏర్పాటుకు కృషి చేసిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌కు కాకినాడ జిల్లా ప్రజలు, భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.

కార్మిక సంఘాలతో డీసీఎల్ జాయింట్ మీటింగ్

- ప్రస్తావనకు వచ్చిన జిల్లా కార్మికవర్గ సమస్యలు

- స్థానికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్

కాకినాడ, మేజర్ న్యూస్ : కార్మిక శాఖ రాష్ట్ర కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో స్థానిక కార్మికుల సమస్యలపై కేంద్ర కార్మిక సంఘాలతో డిసిఎల్ పోలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాయింట్ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో పరిశ్రమలలో పెరుగుతున్న వలస కార్మికులను ప్రభావాన్ని తగ్గించి స్థానికులకు ఉపాధి కల్పించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. లేబర్ కోడ్లు అమల్లోకి వస్తే జిల్లాలో భారీ పరిశ్రమలు సైతం కార్మిక చట్టాల నుండి మినహాయించబడతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణకు రెగ్యులర్ ప్రాతిపదికన సేఫ్టీ చెకింగ్‌లు చేయాలని కోరారు. జిల్లాలో అనేక పరిశ్రమలు ఈ కాలంలో మూతపడ్డాయని వాటిని ప్రభుత్వమే తెరిపించే ప్రయత్నం చేయడం ద్వారా ఉన్న ఉపాధిని కాపాడాలని కోరారు. జిజిహెచ్ లో పనిచేసే మెస్, శానిటేషన్ కార్మికులకు గత కాంట్రాక్టర్ చెల్లించాల్సిన పీఎఫ్ బకాయిలపై చర్చించారు. ఈ సందర్భంగా డిసి ఎల్ పోలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అసంఘటిత కార్మికులందరికీ చేత ఈ శ్రమ నమోదు చేయించాలని కార్మిక సంఘాలను కోరారు. తమ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని, తమ పరిధి కాని సమస్యలను ఆయా డిపార్ట్మెంట్ లకు అందజేస్తామని తెలియజేశారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జిల్లా కోశాధికారి మలకా రమణ, పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ మేడిశెట్టి వెంకటరమణ, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు తాళ్లూరి రాజు, వివి రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు స్థల పరిశీలన

పెద్దాపురం రూరల్,మేజర్న్యూస్ : పెద్దాపురం పట్టణంలో స్థానిక రెవెన్యూ తహశీల్దార్ కార్యాలయంలో లోపల ఉన్న ఖాళీ ప్రదేశాన్ని గురువారం పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణి డిఎల్డిఓ కార్యాలయ ఏర్పాటుకు కొత్తగా ప్రతిపాదించిన స్థలాలను ఆమె పరిశీలించారు. దీనిలో భాగంగా గురుకుల పాఠశాల కోసం ప్రతిపాదిత స్థలం స్థానిక పెద్దాపురం డిఎస్పి కార్యాలయ సమీపంలో ఉన్న స్థలాన్ని కూడా పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె వెంట రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, తదితరులు ఉన్నారు.

మండలంలోని పాఠశాలలను తనిఖీ చేసిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని పాఠశాలలను రంపచోడవరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ గురువారం తనిఖీ చేశారు. కాంప్లెక్సు రీ ఆర్గనైజేషన్‌లో భాగంగా స్థానిక తాహ సిల్దార్ అల్లు సత్యనారాయణ లాగరాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపీప పాఠశాలను, ఎంపీడీవో యాదగిరే శ్వరరావు చెరుకుంపాలెం ఎంపీపీ పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు అటెండెన్స్ లు తనిఖీ చేసి ఉన్నారు. వారి ఇచ్చిన నివేదిక మేరకుఅవే పాఠశాలను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ గురువారంతనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో తాహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో యాదగిరేశ్వరరావు, ఎం ఈ ఓ సూర్య రెడ్డి ఉన్నారు.

రాఘవపట్నంలో ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం

రౌతులపూడి, మేజర్ న్యూస్ : రౌతులపూడి మండలం రాఘవపట్నం గ్రామపంచాయతీ పరిధిలో వాతావరణం కాలుష్యం బోర్డ్ నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ సమావేశ నిర్వహించారు.కాకినాడ జిల్లా రెవిన్యూ అధికారి,పొల్యూషన్ బోర్డ్ ఎడ్యుక్యూటివ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశములో న్యాయవాది, ప్రత్తిపాడు నియోజకవర్గం బహుజనుల కూటమి ప్రెసిడెంట్ పిల్లి బలరాముడు మాట్లాడుతూ ఈ ప్రజాభిప్రాయ సేకరణ ఎయమ్ ర్ ఇండియా లిమిటెడ్ కంపెనీ కొరకు ప్రజాభిప్రాయ సేకరణ చట్ట విరుద్ధంగా,ప్రజా వ్యతిరేకంగా జరుగుతున్నందున అభ్యంతరములు తెలుపుతూ సమావేశం నిలుపుదల కోరుతున్నమ్మన్నారు.రాఘవపట్నం గ్రామ సర్వేనెంబర్ 158 లో సుమారు 15 ఎకరాలు లీజ్ అనుమతుల గురించి ఇచ్చిన ప్రకటన రాఘవపట్నం పంచాయతీ గిరిజన ప్రజల తరఫున హాజరు కాబడి రాజకీయంగా ఈ కంపెనీ ద్వారా జరుగుతున్న ప్రజా నష్టమును కూలంకుశంగా నివేదించడం జరిగింది.ఈ సమావేశం వివరములను ప్రజలకు తెలియపరచకుండా,రహస్య మార్గం ద్వారా ఏర్పాటు చేయడం అధికారుల బాధ్యత రహిత విధులకు నిదర్శనం అన్నారు ప్రజాభిప్రాయ సేకరణ రాజకీయ అండదండలతో అధికారులతో చేయించుకునే ఉద్దేశంతో కిరాయికి తెచ్చిన ప్రజల ద్వారా జరుగుతున్నందున తక్షణమే నిలుపుదల చేయించి ప్రజల సమక్షములో జరిగించాలని డిమాండ్ చేసారు. అదేవిధంగా రాఘవపట్నం పంచాయతీలో ప్రజాభిప్రాయ సేకరణ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా జరుగుతూ ఉందన్నారు.ఈ పంచాయతీ మరియు అనుబంధ గ్రామాలకు స్థిరంగా ప్రయోజనం చేకూర్చడం భవిష్యత్ తరాలకు పర్యావరణ మరియు ఆర్థిక ప్రమాదం నుండి రక్షించడం కోసం పంచాయతీ తీర్మానించలేదని ఆరోపించారు.రాజకీయ ప్రమేయంతో ప్రజా ప్రతినిధులు అంతర్గత రహస్య లావాదేవీలు జరిపి వ్యక్తిగత ప్రయోజనాలు పొంది ప్రజలు మనోభావాలు దెబ్బ తీసే విధంగా ఉంది అన్నారు. మార్పులకు అధికారులు కృషి చేయలేదని సర్వేనెంబర్,రిజర్వ్ ఫారెస్ట్ అనుమతులు ఇరిగేషన్ ద్వారా కాలువ నీరు,వరి పైరు, పొలాలు కలుస్తాయి కాబట్టి కొండలను మాయం చేసి తద్వారా ప్రజల జీవకోటికి నష్టం జరుగుతుందిని అన్నారు.అధికార, పదవి దుర్వినియోగంతో రహస్య కార్యక్రమంగా ఉంది అని ఈ అనుమతులు గాని ఇస్తే పశువులు,గొర్రెలు, మేకలు పెంపకం దారులు జీవాల మేతకు ఇబ్బందులు వస్తాయని తెలియ పరిచారు. కొండలను తవ్విస్తే బ్లాస్టింగ్,డ్రిల్లింగ్ వల్ల కొండలు మీద ఆధారపడిన జీవాలు పశువులు ప్రజలు తీవ్రంగా నష్టపోయితయన్నారు.జీడి,మామిడి తోటలు వివిధ రకాల పంటలు పెంపకం రైతులు నష్టపోతారని సూచించారు.ఈ కొండ త్రవ్వకాల వలన కాలుష్యం ఏర్పడి త్రాగునీరు,సాగునీరు,వాతావరణము కలుషితం అవుతాయని ఈ మైనింగ్ మెటల్ త్రవ్వకాలుగా చెప్పి గ్రానైట్, లాటరైట్

గా కొండల మీద త్రవ్వకాలు జరిపి కొండలు గుట్టలు కనుమరుగు చేస్తారని అన్నారు. స్థానిక యువతకి భాగస్వామ్యంగానే కంపెనీ జవాబిదారితనము రాతపూర్వకంగా లేకుండా మోసముతో వచ్చిన కుట్రలతో పథకం ప్రకారంగా మంజూరు కొరకు వేసిన కార్యక్రమంగా భావింస్తూన్నామని తెలియజేశారు.పర్యావరణ అటవీ పరిరక్షణ చట్టం 1980,అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006తో సామాజిక సంక్షేమం,అభివృద్ధికి స్థానిక గిరిజన ప్రజల ద్వారానే జరగాలని ఏమర్ తోవ్వకాలను, లీజు మంజూరు అనుమతులను ప్రజలచే ప్రజాభిప్రాయం ద్వారానే జరగాలని డిమాండ్ చేశారు.అలా జరగని కారణంగా ఈ సమావేశమును వెంటనే రద్దుచేసి మరొకసారి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని పంచాయతీ తీర్మానం ప్రజల కోస%శీ% చేసినట్లుగా లేదని,సామాజిక బాధ్యతల గురించి ప్రకటించాలని కోరారు. అనుమతులకు చట్ట వ్యతిరేకంగా వివిధ డిపార్ట్మెంట్లు ఇచ్చిన అధికారులపై సివిల్ క్రిమినల్ చర్యల ద్వారా ప్రజలకు జవాబుదారీగా ఉండాలని డిమాండ్ చేసారు.బహుజన కూటమి సభ్యులు సుర్ల శ్రీనివాస్,కే.అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

గ్రేడింగ్ విధానం వీఆర్వోలకు తొలగించాలి

- మండల విఆర్వోల సంఘం వినతి

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : గ్రామ సచివాలయ వ్యవస్థ రేషనైజేషన్‌లో భాగంగా గ్రామ విఆర్వోలకు గ్రేడు విధానం తొలగించి జీతాల బిల్లులు చేసే డ్రాయింగ్ డ్రాప్ అధికారం తాసిల్దారులకు అప్పగించాలని ఆత్రేయపురం మండల విఆర్వోల సంఘం వినతిపత్రం అందించింది. గురువారం ఆ మేరకు వినతి పత్రాన్ని ఇంచార్జ్ తాసిల్దార్ రాపాక శ్రీరామచంద్రమూర్తికి అందించారు. ఈ సందర్భంగా విఆర్వోలు వై ఏలియా, పిడిఎస్ శేషగిరి బాబు, బి.పరంజ్యోతి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో గ్రామ సచివాలయం నందు పనిచేయుచున్న గ్రామ సచివాలయ ఉద్యోగులను మూడు కేటగిరులుగా విభజించుట శాస్త్రీయమైన ఆలోచన అని అన్నారు. సచివాలయం ఉద్యోగులను, టెక్నికల్, అస్పరెంట్, సంక్షేమ విభాగాలుగా విభజించడం వలన ప్రభుత్వ పథకాలు సత్వరమే ప్రజలకు చేరుతాయని అయితే గ్రామ సచివాలయ కార్యదర్శి ఆధ్వర్యంలో పనిచేస్తున్న వీఆర్వోలకు ప్రస్తుతం సచివాలయ కార్యదర్శులు డీడీవోలుగా జీతాల బిల్లు రూపొందించే విధానం సరికాదని గ్రామ విఆర్ఓ లను పంచాయతీ కార్యదర్శిల ఆదీనం నుంచి తొలగించి విఆర్వో లకు జీతాల బిల్లు రూపొందించే డిడిఓ అధికారం తాసిల్దారులకు అప్పగించాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో మండల పరిధిలోని 17 గ్రామాలకు చెందిన గ్రామ వీఆర్వోలు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు సంవత్సరానికి మూడు (3) గ్యాస్ సిలిండర్‌లు ఉచితం

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : పేద కుటుంబాలకు సంవత్సరానికి మూడు (3) గ్యాస్ సిలిండర్ లు ఉచితంగా పంపిణి చేయడము జరుగుతున్నదని, ఈ విషయంలో ఏజెన్సీ , వారి ప్రతినిధులు అనధికార వసూళ్లు చేస్తున్నారని ఆరోపణలు నేపథ్యంలో అటువంటి ఘటనలను ఉపేక్షించడం జరగదని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం డి ఎస్ వో కార్యాలయంలో గ్యాస్ ఏజెన్సీ డీలర్ల సమావేశంలో ముఖ్య అతిథిగా జెసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసి చిన్న రాముడు మాట్లాడుతూ, జిల్లా లో ఉచితంగా గ్యాస్ సిలిండర్లు పొందుతున్న లబ్దిదార్లుకు సిలిండర్లకు తాము చెల్లించిన నగదు 24-48 గంటల లోపు పనిదినాలలో తమ ఖాతాల్లో జమ అవుతున్నాయని లబ్దిదారులు వ్యక్తం చెయ్యడము జరుగుతున్నదన్నారు.

అదే విధముగా లబ్దిదారులు దీపం -2 ఉచిత గ్యాస్ పదకం క్రింద చెల్లించవలసిన అసలు బిల్లుకు అదనంగా కొన్ని గ్యాస ఏజన్సీల డెలివరీ బాయ్ లు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యములో సదరు గ్యాస్ ఏజన్సీ సేల్స్ అధికారులతో సమావేశం నిర్వహించి లబ్దిదారుల నుంచి అధిక మొత్తం లో నగదు వసూలు చెయ్యవద్దని ప్రతి నెల రెండు సార్లు గ్యాస్ డెలివరీ బాయ్‌లుకు మీటింగ్ నిర్వహించవలసినదిగా మరియు రిపిటేడ్‌గా తప్పు చేసే ఏజెన్సీలు పై తగు చర్య తీసుకోనబడునని హెచ్చరించడమైనది.

కావున ఈ పథకం క్రింద ఏ ఒక్కరు అదనంగా డబ్బు చెల్లించవలసిన అవసరం లేదని ఆ విధముగా కాకుండా లబ్దిదారులు నుండి గ్యాస్ ఏజన్సీలు / డెలివరీ బాయిలు గాని అదనంగా డబ్బులు వసూలు చేసినచో జిల్లా పౌరసరఫరాల అధికారి, తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం వారి మొబైల్ నెంబర్ 8008301429 నకు ఫిర్యాదు చెయ్య వచ్చునని తెలిపారు. అర్హత కలిగిన పేద ప్రజలకు ఉద్దేశించిన ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం లబ్దిదారులు సక్రమంగా వినియోగించుకొని ఎటువంటి అవకతవకలకు గాని, బ్లాక్ మార్కెట్ లో అమ్ముటకు గాని ఏజన్సీలు పాల్పడరాదని ఇందుమూలముగా తెలియజేయడమైనది. ఈ సమావేశంలో ఇంచార్జీ జిల్లా పౌర సరఫరాల అధికారి ఎం. నాగంజనేయులు, డిటి సురేష్, గ్యాస్ ఏజెన్సీ డీలర్ల అసోసియేషన్‌కు చెందిన అప్పాజీ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

విజయ సాధనకు ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, కఠిన పరిశ్రమ ముఖ్యం

- సైన్స్ పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ సి.వి.సర్వేశ్వరశర్మ

అల్లవరం,మేజర్న్యూస్ : చదువు,ఉద్యోగం, ఏదైనా ప్రాజెక్ట్ కావచ్చు- వీటిలో అద్భుతమైన విజయం సాధించాలంటే ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, కఠిన పరిశ్రమ ముఖ్యమని కోనసీమ సైన్స్ పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ సి.వి.సర్వేశ్వర శర్మ అన్నారు. స్థానిక బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగం వారు ఏర్పాటుచేసిన కోనసీమ సైన్స్ పరిషత్ 2902వ మహాసభలో డాక్టర్ సర్వేశ్వర శర్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇంజనీరింగ్ మొదటి సంవత్సర విద్యార్థులందరినీ ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి విద్యార్థీ ఉత్తమ సాంకేతిక నిపుణునిగా ఎదిగే లక్ష్యంతో చదువుకునే సమయంలోనే అనేక నైపుణ్యాలు నేర్చుకోవాలని సూచించారు డాక్టర్ శర్మ. సైన్స్ సూత్రాలను వస్తురూపంలో మలచి ఉపయోగకరమైన సాధనాలు కనిపెట్టడమే సాంకేతికత అని గుర్తు చేశారు. ఇంజనీర్లు తప్పనిసరిగా సాంకేతికతను వృత్తిగా స్వీకరించాలని స్పష్టం చేశారు శర్మ. ముందుగా అధ్యక్షోపన్యాసం చేసిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.మహేశ్వర్ మాట్లాడుతూ సాంకేతికత అభివృద్ధి చెందడంతో జనజీవనశైలిలో ఎన్నెన్ని మార్పులు చోటు చేసుకున్నయో వివరించారు. సాంకేతికత దేశ ప్రగతికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.ప్రవీణ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మనం పని చేస్తున్నప్పుడు సులువుగా అనవసరపు ఆలోచనలు వస్తాయని, ఫలితంగా దృష్టి పని నుండి మరొకవైపుకు మరలిపోతుందని ఇలాంటి అనవసర ఆలోచనలకు స్వస్తి చెప్పి మనసును పనిమీద లగ్నం చేయాలని, ఏకాగ్రత అంటే అదేనని వివరించారు. అనంతరం డా. సి.వి.సర్వేశ్వరశర్మను బీవీసీ విద్యాసంస్థల అధినేత బోనం కనకయ్య ఘనంగా సన్మానించారు. తన గురువుకు సన్మానం చేయడం తనకెంతో ఆనందం కలిగించిందని, తన విద్యార్థి దశ జ్ఞాపకాలను అందరితో పంచుకున్నారు. ముఖ్య అతిథిని డాక్టర్ శ్రీపాద రామకృష్ణ పరిచయం చేయగా సైన్స్ మరియు హ్యూమానిటీస్ విభాగ అధిపతి ఏ.దుర్గామాధురి వందన సమర్పణ చేశారు.

12న జరిగే మన్యం బంద్‌కు ఆదివాసీ ఉద్యోగ సంఘాల మద్దతు

- ఉద్యోగ జేఏసీ జిల్లా నాయకులు సోడే నారాయణ



చింతూరు, మేజర్ న్యూస్ : చింతూరు జేఏసీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉద్యోగ జేఏసీ జిల్లా నాయకులు సోడే నారాయణ పాల్గొని మాట్లాడుతూ, ఇప్పటికే మాకు మా ప్రాంతానికి జీవనదారమైన జీవో నెంబర్ మూడును కొట్టేసి ఈ ఏజెన్సీకి మమ్మల్ని సగం దూరం చేశారు అన్నారు. ఇప్పుడు టూరిజం పారిశ్రామికవేత్తల సమావేశంలో షెడ్యూల్ ప్రాంతంలో ఎస్టీలు పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టలేరని ఎస్టీలను కించపరుస్తూ, 1/70 భూ బాదలయింపు నిషేధ చట్టన్ని సవరణ చేయడానికి ఉన్నా అవకాశాలను అధ్యయనం చేయాలని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కలెక్టర్లకు సూచించడాన్ని ఏ విధంగా పరిగణలోకి తీసుకవాలని, ఈ విషయపై నిరసన వ్యక్తం చేస్తూ ఈనెల 12వ తారీఖున రాష్ట్రవ్యాప్త మన్యం బందుకు ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ పిలుపునిచ్చింది, ఆబంద్‌కు మా ఆదివాసీ ఉద్యోగ సంఘం ఈ సందర్భంగా మద్దతు తెలియజేస్తున్నామని అన్నారు. 12న జరిగే ఈబంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు అన్ని ఉద్యోగ సంఘాలు తమ మద్దతు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు సోడే బాలకృష్ణ, వీరభద్రం, జేఏసీ డివిజన్ చైర్మన్ జల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పలు ప్రాంతాల్లో అగ్నిప్రమాద బాధితులకు అండగా నిలిచిన మోటూరి దంపతులు

అల్లవరం, మేజర్ న్యూస్ : అల్లవరం మండలం దేవగుప్తం గ్రామంలో బుంగ చిట్టి బాబు అనే దివ్యాంగుల కుటుంబం అగ్ని ప్రమాదానికి గురైంది. ఆ విషయం తెలుసుకున్న చిందాడగరువు ఎంపిటిసి మరియు పవన్ కళ్యాణ్ సేవ ట్రస్ట్ అధ్యక్షులు మోటూరి కనకదుర్గ వెంకటేశ్వర రావు దంపతుల ధన సహాయంతో వారి కుటుంబానికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, నూతన వస్త్రాలు మోటూరి దంపతులు మరియు యేంట్రుకోన సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాసరావు వీరి చేతుల మీదుగా గురువారం అందజేయడం జరిగింది. అలాగే అమలాపురం మండలం బట్లపాలెం గ్రామంలో ఒక దివ్యాంగుడి ఇల్లు అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా కాలినది. ఈ కుటుంబానికి కూడా మోటూరి కనకదుర్గ వెంకటేశ్వరరావు దంపతులు ధన సహాయంతో నిత్యవసర సరుకులు, బియ్యం బస్తా, దుప్పట్లు చీరలు పంచి పెట్టడం జరిగింది. మరియు ఈదరపల్లి బొంతువారిపేటలో ఐదు కుటుంబాలు అగ్ని ప్రమాదానికి గురై ఇల్లును కోల్పోయారు. ఈ ఐదు కుటుంబాలకి కూడా మోటూరి కనకదుర్గ వెంకటేశ్వరరావు దంపతుల ధన సహాయంతో నెలకు సరిపడే నిత్యవసర సరుకులు, బియ్యం బస్తా, దుప్పట్లు, చీరలు పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా యేంట్రుకోన సర్పంచ్ తిక్కరెడ్డి శ్రీనివాసరావు, గుమ్మల్ల నాయుడు, కొప్పుల నాగ మానస, చింతపల్లి చిన్న, పాలమూరు బాబురావు, సత్యనారాయణ, వంగ నాయుడు, వర్రే సూరిబాబు, సాయిబాబు, రాంబాబు, అర్జున్, చిన్నబాబు పాల్గొన్నారు.

ఇతర ప్రాంతాల భక్తుల పట్ల మర్యాదగా నడుచుకోండి

- పిఠాపురం పట్టణ ఆటో డ్రైవర్లకు సిఐ జి.శ్రీనివాస్ సూచన

పిఠాపురం, మేజర్ న్యూస్ : ఇతర రాష్ట్రాలు మరియు ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల పట్ల మర్యాదగా నడుచుకోవాలని ఆటో డ్రైవర్లకు పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్ సూచించారు. ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మరియు సబ్ డివిజనల్ అధికారి పాటిల్ దేవరాజ్ మిశ్రా వారి ఆదేశానుసారం... గురువువారం పిఠాపురం శ్రీ పాద శ్రీ వల్లభ దేవస్థానం నందు గల ఆటో యూనియన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు.

మహారాష్ట్ర ఇతర ప్రాంతాల నుంచి భక్తులు పట్ల, గౌరవంగా నడుచుకోవాలని, విధిగా ఖాకి షర్ట్ ధరించాలని, ఫ్రంట్ సిట్టింగ్ మరియు వెనుక అధిక ప్రయాణికులను ఎక్కించుకో రాదని, ప్రతి ఒక్కరికి లైసెన్స్ లైసెన్స్, ఇన్సూరెన్స్ ఇతర వెహికల్ రికార్డ్స్ అన్ని అప్డేటెడ్ గా ఉండాలన్నారు. పరిమిత వేగంతో డ్రైవింగ్ చేస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ... ప్రయాణి కులను సురక్షితంగా వారి గమ్యానికి చేర్చాలని తెలియచేస్తున్నావ ఎన్నారు. పై నిబంధనలు ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయి అని తెలియచేయడమైనదన్నారు. ఈ సమావేశంలో ఇతర పోలీసు సిబ్బంది మరియు శ్రీపాద శ్రీ వల్లభ ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధర్మనిధి సేకరణ కార్యక్రమం

చింతూరు, మేజర్ న్యూస్ : చింతూరు మండల కేంద్రంలోని గురువారం ఎర్రంపేట గ్రామంలో టింబర్ డిపోలో గల గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి ఆలయంలో సమరసత సేవా ఫౌండేషన్ హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా ధర్మ నిధి సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చింతూరు సేవా భారతి వైద్యులు గంగాధర్ ప్రసాద్ హాజరైనారు. హిందూ ధర్మ రక్షణ కొరకు ఈ కార్యక్రమంలో భాగంగా కరపత్రములు ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి కరి శ్రీనివాస్ మాట్లాడుతూ గత పది సంవత్సరములుగా సమరసత సేవ ఫౌండేషన్ చేస్తున్న ధర్మకార్యానికి, ధర్మ ప్రచారానికి మద్దతును హిందూ సమాజం నుండి పొందడం, ధర్మ నిధి సేకరణ యొక్క ఉద్దేశం ప్రథమ ఉద్దేశం అన్నారు. మన ధర్మాన్ని మనం రక్షించుకోవడం మన అందరి బాధ్యత అని, మన ధర్మం యొక్క విశిష్టతను తెలుసుకుంటూ దానిని నిలుపుకుంటూ పరాయి మతాల యొక్క దుష్ప్రచారాన్ని అడ్డుకోవడలో ప్రతి ఒక్కరూ ముందు అడుగు వేయాలి అన్నారు. మనవారు మతం మారకుండా చూడడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలన్నారు. మాయ మాటలకు లొంగిపోయి, విధర్మయ మతాలలోకి వెళ్లిపోయిన సరే, మన బంధువులను ఆత్మీయంగా పలకరించి తిరిగి స్వధర్మంలోనికి తీసుకురావడమే మన అందరి తక్షణ కర్తవ్యం అని అన్నారు. మన సంస్కృతి పట్ల వ్యతిరేక భావనను పెంచేవారిపట్ల జాగ్రత్త వహించాలి అన్నారు. ఈ రకమైన అనేక ఆలోచనలను గ్రామస్థాయిలో పాదుకొల్పి గ్రామస్తులను చైతన్యవంతులుగా తీర్చిదిద్దడం కోసం మన కుటుంబ వ్యవస్థను పటిష్టం చేసుకోవడం కోసం గుడి ఆధారత గ్రామ వికాసాన్ని సాధించడం కోసం సమరసత సేవా ఫౌండేషన్ గ్రామస్థాయిలో చేస్తున్న కార్యానికి మీరంతా మద్దతు పలకవలసిందిగా కోరారు. భీష్మ ఏకాదశి నుండి మహాశివరాత్రి వరకు అనగా ఫిబ్రవరి 8వ తేదీ నుండి 26వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ధర్మనిధి సేకరణ అభియాన్ జరుగుతున్నది అన్నారు. పూజ స్వామీజీలు, పీఠాధిపతులు, మఠాధిపతులు మొదటగా ధర్మ నిధిని ప్రారంభి స్తున్నట్లు తెలియజేశారు. గ్రామస్థాయిలో.. దేవాలయ ఆధారంగా.. సుసంఘటిత హైందవ సమాజ నిర్మాణం జరిగిన రోజున ఈ దేశంలో మన స్వాతంత్ర సమరయోధులు కోరుకున్న రామ రాజ్య స్థాపన అన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి అధ్యక్షులు రమణారెడ్డి, ముత్యాల శ్రీరామ్, సల్మాన్ రాజు, బొజ్జ పోతురాజు, అప్పలనాయుడు, అల్లి శ్రీను, వెంకటరమణ, విష్ణుమూర్తి, అల్లి కృష్ణవేణి, ఎర్ర రమాదేవి, గుడ్ల సరోజిని తదితరులు పాల్గొన్నారు.

శతాబ్ది రెవెన్యూ భవన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీఓ

పెద్దాపురం,మేజర్న్యూస్: పెద్దాపురం పట్టణంలో స్థానిక మెయిన్‌రోడ్‌లో గల శతాబ్ది రెవెన్యూ భవన్‌ను (కాజా) గురువారం ఆర్డీఓ కె.శ్రీరమణి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె కార్యాలయంను పరిశీలిస్తూ వీఆర్వోలు అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, ఆమె సూచించారు. ఆమె వెంట డిప్యూటీ తహశీల్దార్ కాంతారావు, వీఆర్వోలు కిరణ్, సర్వేయర్ సామోరు, కాంతారావు, తదితరులు ఉన్నారు.

హెల్త్ ఎడ్యుకేషన్ డైరీ మరియు క్యాలెండరు ఆవిష్కరించిన..

- జోన్ 2 రీజనల్ డైరెక్టర్ శ్రీమతి పద్మ శశిధర్

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ప్రజలకు అవగాహన కల్పించి వ్యాధులను అరికట్టడంలో జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాలలో ఆరోగ్య విద్య ఎంతో అవసరమని రీజినల్ డైరెక్టర్ శ్రీమతి పద్మ శశిధర్ అన్నారు. గురువారం స్థానిక జిల్లా జోన్ - 2 ప్రాంతీయ సంచాలకులు వారి కార్యాలయంలో జోన్ 2 రీజినల్ డైరెక్టర్ శ్రీమతి పద్మ శశిధర్ ఆంధ్రప్రదేశ్ హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ మరియు క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో ఆరోగ్య విద్య ద్వారా ముందస్తుగానే ప్రజలకు అవగాహన కలిగించడం ద్వారా వ్యాధులను అరికట్టవచ్చని ప్రతి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో ఈ ఆరోగ్య విద్య ఎంతో అవసరమని తెలియజేశారు. అదే విధంగా డిప్యూటీ డైరెక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ ఆరోగ్య శాఖలో మెటీరియల్స్ ప్రింట్ చేయడంలో మీడియా ఆఫీసర్స్ యొక్క పాత్ర ఎంతో ప్రాధాన్యం సంతరించుకున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో సత్యకుమార్ నల్లూరి, సీనియర్ అసిస్టెంట్ సాయి, ప్రభుత్వ మెడికల్ కాలేజీ %ఖ్రావీ% స్టాఫ్, లెక్చరర్ ఇన్ సోషల్ సైన్సెస్ అయిన పేరయ్య శాస్త్రి, ప్రసన్న, శ్రీనివాసమూర్తి తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సామర్లకోటలో సామూహిక ఎలుకల నిర్మూలన

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట మండలంలో అన్ని రైతు సేవా కేంద్రం లలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం లో భాగంగా రైతులకు ఉచితంగా ఎలుకల ముందు బ్రోమోడైలిన్ మందు ని నూకలతో కలిపి పంపిణీ చెయ్యడం జరుగుతుందని మండల అగ్రికల్చర్ అధికారి ఐ.సత్య తెలిపారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కావున రైతులందరూ శుక్రవారం వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని కోరుతున్నామన్నారు. ఇప్పటికే గ్రామంలో ఆర్ ఎస్ కె సిబ్బందికి సామూహిక ఎలుకలు నిర్మూలన కార్యక్రమం ఏ విధాగం చెయ్యాలి దాని గురించి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ముందు రోజు ప్రతీ రైతు పొలం లో ఎలుకలు కన్నాలను గుర్తించి మార్క్ చెయ్యడం ఎలుకల మందు మిశ్రమానికి కావలిసిన నూకలు,నూనె, పంప్లెట్స్, బేనర్ అన్ని రెడీ చేసుకోవడం జరిగింది. ప్రతీ గ్రామంలో దండోరా మరియు మైక్‌లు మరియు రైతు గ్రూప్ లు ద్వారా రైతులకు తెలియ చెయ్యడం జరిగింది.

నేడు విద్యుత్ అంతరాయం

పెరవలి, మేజర్ న్యూస్ : ఫిబ్రవరి 7వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు 33/11 పెరవలి విద్యుత్ సబ్ స్టేషన్ వార్షిక మర్మత్తుల మరియు మైంటెనెన్సు పనులు నిమిత్తం పెరవలి,ముక్కామల,అజ్జరం ,కాకరపర్రు,తీపర్రు,ఖండవల్లి,కొత్తపల్లి , నల్లకులవారి పాలెం, కాపవరం గ్రామముల పరిధిలో గృహ, వాణిజ్య, పరిశ్రమ విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయము కలుగును.అదేవిదంగా 33/11 కె.వి మల్లేశ్వరం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధి లోని అన్నవరప్పాడు, మల్లేశ్వరం,కడింపాడు,పిట్టలవేమవరం, గ్రామాలకు 33 కె.వి పెనుగొండ- పెరవలి విద్యుత్ లైన్ ట్రీ కటింగ్ నిమిత్తం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగును. వ్యవసాయ 3 ఫేస్ విద్యుత్ ఉదయం 5 గంటల నుండి 8 గంటల వరకు, మధ్యాహ్నం 1 గంట నుండి 5 గంటల వరకు సరఫరా చేయబడును.కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా కోరుచున్నాము అని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణ అప్పారావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

శ్రీ సత్యదేవుని అన్నదాన పథకానికి రూ.1,11,600లు విరాళం

అన్నవరం,మేజర్న్యూస్ : కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారా యణస్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి హైదరాబాద్ వాస్తవ్యులు పుణ్యమంతుల సత్యనారాయణ దంపతులు రూ.1,11,600లు విరాళంగా దేవస్థానం ఈవో వి.సుబ్బారావుకు అందజేశారు. దీనిపై వచ్చే వడ్డీతో ప్రతి సంవత్సరం ఏప్రిల్ 18న అన్నదానం జరిపించాలని దాత కోరినారు. దాతను దేవస్థానం అధికారులు అభినందించారు.

శాసనమండలి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

– సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ

రంపచోడవరం,మేజర్న్యూస్ : ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ తెలిపారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలు నిర్వహణపై రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ, రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి జి.సాయి ప్రశాంత్ గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కెఆర్.కల్పశ్రీ మాట్లాడుతూ పూర్వపు ఉభయ గోదావరి జిల్లాలకు సంబంధించిన పట్టభద్రుల ఎన్నికలు నిర్వహించేందుకు రంపచోడవరం డివిజన్, చింతూరు డివిజన్లో మొత్తం 12 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. మొత్తం 12 పోలింగ్ కేంద్రాలు పరిధిలో 4,664 మంది పట్టభద్రులు ఓటర్లు ఉన్నారని ఆమె తెలిపారు. మొత్తం 7 జోన్లు, 7 రూట్లుగా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. రంపచోడవరం, మారేడుమిల్లి, దేవీపట్నం, గంగవరం, అడ్డతీగల, వై రామవరం, రాజవొమ్మంగి, చింతూరు, యాటపాక, కూనవరం, వి.ఆర్.పురం మండల కేంద్రాలలో ఒక్కొక్క పోలింగ్ స్టేషన్ అదేవిధంగా వై.రామవరం మండలం ఎగువ ప్రాంతంలోని డొంకరాయిలో ఒక పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈనెల10వ తేదీ చివరి రోజు నామినేషన్లు స్వీకరణ, 11వ తేదీన స్క్రూట్, ఈనెల 13వ తేదీ నామినేషన్ విత్‌డ్రా, ఈనెల 27వ తేదీన ఉదయం 08:00 గంటల నుండి సాయంకాలం 04:00

గంటల వరకు శాసనమండలి ఎన్నికలు పోలింగ్ జరుగుతుందని అదేవిధంగా ఎన్నికలు అనంతరం రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో రిసెప్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ రిసెప్షన్ సెంటర్లో ఎన్నికల బాక్సులు తీసుకొని అనంతరం ఏలూరుకు ప్రతిష్టాత్మకమైన భద్రత వలయంలో తరలించడం జరుగుతుందని ఆమె తెలిపారు. అదేవిధంగా మార్చి మూడో తేదీన ఏలూరులో కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని ఆమె తెలిపారు. రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి జి.సాయి ప్రశాంత్ మాట్లాడుతూ శాసనమండలి ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ వచ్చినప్పుడు నుండి ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని ఆయన తెలిపారు. ఎక్కడైనా మీటింగులు జరుపుకోవాలని అనుకుంటే 48 గంటలు ముందు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఒకే రోజు రెండు పార్టీలకు సంబంధించిన అభ్యర్థులు సమావేశాలు ఏర్పాటు చేసుకుంటే కొన్ని ఇబ్బందులు తలెత్తుతాయని, అదేవిధంగా ఒక్కొక్క పార్టీ వారు ఒక్కొక్క రోజు సమావేశాలు ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందని వివిధ పార్టీలకు సంబంధించిన ప్రతినిధులకు ఆయన తెలియజేయడం జరిగింది. ఎన్నికల నిబంధనలు అన్ని పార్టీలకు వర్తిస్తుందని ఆయన తెలిపారు. ఈ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలు ప్రశాంతంగా అదేవిధంగా సజావుగా నిర్వహించేందుకు అన్ని పార్టీలకు సంబంధించిన ప్రతినిధులు సహాయ సహకారాలు అందించాలని ఆయన అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, అదేవిధంగా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక నిఘా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రంపచోడవరం తాసిల్దార్ పి.రామకృష్ణ, పెంటపాటి అనంత మోహన్, బుద్ధ వెంకన్న బాబు, కొమ్మిశెట్టి బాలకృష్ణ, చోళ్ళ బొజ్జి రెడ్డి, బాలు రెడ్డి, యం.వాణిశ్రీ, చుక్క సంతోష్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ ఎన్.వి.వి. సత్యనారాయణ, మణికంఠ పాల్గొన్నారు.

20 నుండి శ్రీ రాఘవేంద్రస్వామి బృందావన 47వ వార్షికోత్సవ వేడుకలు

కాకినాడ,మేజర్న్యూస్ : కాకినాడ ఫిబ్రవరి 6 శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావన్ సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 20 నుండి 47వ వార్షికోత్సవ వేడుకలను భారీ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు సమితి కోశాధికారి ప్రముఖ ఆధ్యాత్మిక చింతనాపరులు వై.వెంకటేష్ తెలిపారు.ఈమేరకు వార్షికోత్సవ ఆహ్వాన పత్రాలను ఉడిపి శిరూర్ మఠాధిపతులు వేదవర్ధనతీర్థ స్వామీజీ ఆవిష్కరించి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడాలని ఆశీర్వదిస్తూ ఫల మంత్రాక్షతులను వెంకటేష్ మరియు ప్రధాన అర్చకులు రవీంద్ర భట్టు లకు అందించారు.

ఈ వేడుకలు ఈనెల 19 ఉదయం 8 గంటల నుండి ప్రారంభమవుతుందని సర్ప దోష నివారణ, నాగపూజ పేరిట ఆశ్లేష బలి ప్రత్యేక పూజ జరుగుతుందన్నారు. 20వ తారీకు గురువారం ఉదయం 6 గంటలకు తులాభార విశేష సేవా కార్యక్రమం జరుగుతుందన్నారు. అనంతరం గణపతి హోమము, ప్రార్థన, పుణ్యాహవచనము, పంచగవ్యము, నవగ్రహ యాగము, నవగ్రహ దానము, పవమాన హోమము, మహా పూజ, సమారాధన జరుగుతుందన్నారు.సాయంత్రం ఐదు గంటల నుండి శ్రీ రాఘవేంద్ర స్వామికి కనకాభిషేక సేవ జరుగుతుంది. అనంతరం పాదపూజ, రంగ పూజ, అష్టావధాన పూర్వక పవళింపు సేవ జరుగుతుందని అనంతరం ప్రసాద వితరణ జరుగుతుంది. ఈనెల 21 శుక్రవారం ఉదయం 6:00 నుండి పంచామృత పూర్వక పంచావింశతి కలసాదివాసం, ప్రధాన హోమములు, గోమూల్య దానం, పంచ వింశతి బ్రహ్మ కలశాభిషేకము, మహా పూజ, అన్న సమారాధన జరుగుతుంది. సాయంత్రం ఐదు గంటల నుండి శ్రీ రాఘవేంద్ర స్వామికి కనకాభిషేక సేవ జరుగుతుంది. అనంతరం పాదపూజ, విశేష పూజలు, రంగ పూజ, దీపారాధన, మహా పూజ, అష్టావధాన పూర్వక పవళింపు సేవ, ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. ఈనెల 22న శనివారం ఉదయం 6 గంటల నుండి మహా పూజ, సమారాధన, సాయంత్రం నాలుగు గంటల నుండి శ్రీ రాఘవేంద్ర స్వామి ఉత్సవ మూర్తులతో నగర వీధులలో రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు .అనంతరం రాత్రి 8 గంటల నుండి పాదపూజ, రంగ పూజ, అష్టావధాన పూర్వక పవళింపు సేవ, ప్రసాద్ వితరణ జరుగుతుంది. 23వ తేదీ ఆదివారం ఉదయం అవభ్రత స్నానము, నవక హోమము, కలశాభిషేకము, జరుగుతుందని వెంకటేష్ వివరించారు.తులాభార సేవతోపాటు ఇతర సేవా కార్యక్రమాల వివరాలు సమితి ట్రస్ట్ కార్యాలయంలో తెలుసుకోవచ్చని ఆయన అన్నారు. ఈ ఉత్సవ మూడు రోజులు భక్తులకు అన్నదాన సేవా కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ప్రతి భక్తుడు పాల్గొని వారి సహాయ సహకారాలను అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాకినాడ మధ్వసభ కోశాధికారి వేముగంటి రాము, మధ్వ పురోహితులు యాతగిరి మద్వేష్, రాచూరి రామకృష్ణ, సమితి అధ్యక్షులు భగీరథ శర్మ, కార్యదర్శి వై.రాఘవేంద్రరావు, సంయుక్త కార్యదర్శి సత్తిరాజు వెంకటరత్నం, ఉపాధ్యక్షులు ఎస్.అనంతరామారావు, ట్రస్టీలు పాల్గొన్నారు.

డ్వాక్రా సభ్యులకు తెలియకుండానే మూడు సంఘాల ఖాతాల్లోకి లోను సొమ్ములు

- ఒక్కొక్క సంఘానికి 20 లక్షల మంజూరు
- సంఘాల మహిళల ఆందోళనతో విచారణ చేపట్టిన సీసీలు

రాజవొమ్మంగి,మేజర్న్యూస్ : మండలంలోని సుబ్బంపాడు గ్రామ సంఘానికి చెంది దూసరపాము గ్రామంలోరాజవొమ్మంగి యూనియన్ బ్యాంకు అధికారి సంఘ సభ్యులు అనుమతి లేకుండా రుణాలు మంజూరు చేశారనే ఫిర్యాదు మేరకు ఐదుగురు వెలుగు సీసీలు దూసరపాము గ్రామంలో ఆయా గ్రూప్ సభ్యులతో గురువారంవిచారణ చేపట్టారు. స్రవంతి, అరుణ, ఇందిరా గ్రూప్ సభ్యులకు ఒక్కొక్క సంఘానికి బ్యాంకు నుండి 20 లక్షల చొప్పున లోనుమంజూరు అయినట్లు సీసీలు తెలిపారు. మూడు సంఘాల నుండి 33 మంది సభ్యులు హాజరు కావాల్సి ఉండగా కేవలం 13 మంది విచారణకు హాజరు అయినట్లు సీసీలు తెలిపారు. ఇందిరా సంఘం ప్రతినిధులు అందుబాటులో లేకపోవడంతో స్రవంతి, అరుణ సంఘాల రికార్డు బుక్కులు, బ్యాంకు ఖాతా బుక్ లు పరిశీలించడం జరిగిందని కట్టుబడి విధానం సక్రమంగానే ఉన్నట్లు తెలిపారు. తనిఖీ చేసిన రెండు సంఘాలకు అప్పు ఉండగా కొత్తగా 20 లక్షల చొప్పున లోన్ మంజూరు చేసి ఉన్నారని పాతకాయలు ఉండగా లోన్ మంజూరు చేయడం నిబంధనలకు విరుద్ధమన్నారు. ఒక్క సంఘానికి లోన్ మంజూరు కావాలంటే తొలితగా సీసీ, ఏపీఎం అనుమతి అనంతరం బ్యాంక్ మేనేజర్ ని కలవడం వారు అనుమతితో డాక్యుమెంట్ పూర్తి చేసిన తర్వాత లోన్ మంజూరు అవుతుందని సీసీలు తెలిపారు. డిసెంబర్ 31న ఆయా ఖాతాల్లో లోన్ మంజూరు అయి సొమ్ములు జమ అయ్యినట్లు జనవరి 4న లోను బకాయ కట్టడం కోసం బ్యాంకు కు వెళ్లడంతో తెలిసినట్లు మహిళలు తెలిపారు.ఏపీఎం ఆదేశాల మేరకు విచారణ చేపట్టామని నివేదికను ఉన్నత అధికారులకు అంద చేస్తామని సీసీలు సత్యనారాయణ, రామకృష్ణ, లింగమ్మ, లక్ష్మి నారాయణ, కళ్యాణం, తెలిపారు.

ఏంఎస్ఎమ్ఈ సర్వేకి సహకారం అందచేయాలి

-పేదరిక నిర్మూలన దిశగా పి-4 సర్వే చెయ్యాలి
- జిల్లా కలెక్టర్ ప్రశాంతి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : పేదరిక నిర్మూలన, విజన్ 2047 అంశాల నేపథ్యంలో మార్గదర్శకాలు అనుసరించి సర్వే నిర్వహించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం విజయవాడ నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. విజయానంద్, ఇతర ఉన్నతాధికారులు పీ 4 సర్వే ప్రక్రియ, మార్గదర్శకాలు, కలెక్టర్ల ఆధ్వర్యంలో చేపట్టవలసిన చర్యలపై దిశా నిర్దేశం చెయ్యడం జరిగింది. స్థానిక కలెక్టరేట్ దృశ్య మాధ్యమం సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, మునిసిపల్ కమిషనర్ కేతన్ గార్గ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పీ ప్రశాంతి మాట్లాడుతూ, పీ 4 కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యంతో, ప్రతి ఇంటికీ అభివృద్ధి, ప్రతి జీవితానికి ప్రగతి, స్వర్ణాంధ్ర ఏ 2047 దిశగా, సమాజం లో వున్న 20% గుర్తించి వారి మెరుగైన స్థితిని కల్పించే దిశగా ఫెబ్రవరి 7 నుంచి సర్వే నిర్వహించవలసి ఉందనారు. అత్యంత నిరుపేదల అభ్యునతికి %్రూ%4 మోడల్-పీపుల్, ప్రైవేట్, పబ్లిక్ పార్టనర్షిప్ ద్వారా టాప్ 10% తెలుగు ప్రవాసులు మరియు అధిక సంపన్నవ్యక్తుల (%ఎచీ×%) సహకారంతో పేదరికం లేని సమాజాన్ని సాధించడానికి కృషి ఈ సర్వే ముఖ్య ఉద్దేశం అన్నారు. ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త- ప్రతి ఇంటిని వృద్ధి కేంద్రంగా మార్చడం కుటుంబ సాధికారతలో భాగస్వాములుగా కుటుంబాలకు సంపద సృష్టించడం (ప్రభుత్వ ప్రజల ప్రైవేట్ భాగస్వామ్యం) ముఖ్య ఉద్దేశం అన్నారు. జిల్లాలో ఎం ఎస్ ఎం ఈ సర్వే విద్యుత్తు కనెక్షన్స్ ఆధారంగా చేపట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు. జిల్లాలో ఎం ఎస్ ఎం ఈ యూనిట్స్ కి సంబంధించి 92,960 విద్యుత్తు కనెక్షన్స్ ఉన్నాయని, వాటిలో ఇప్పటి వరకు 28,229 యూనిట్లు సర్వే చేశామని తెలిపారు. మిగిలిన సర్వే సజావుగా పూర్తి చేసేందుకు జిల్లా ప్రజలు, వినియోగదారులు సహకరించాలని కలెక్టర్ పి ప్రశాంతి విజ్ఞప్తి చేశారు. ఏ కుటుంబం కూడ వెనుకపడకుండ సమ్మలిత వృద్ధిని ప్రోత్సహించడం ప్రధమ 10% అధిక సంపన్నులు వెనుకబడిన 20% ప్రజలకు తోడ్పాటు అందజేయడం పి 4 సర్వే ముఖ్య ఉద్దేశం అన్నారు. విక్షిత్ భారత్‌కు అనుగుణంగా, స్వర్ణ ఆంధ్ర ఏ2047 విజన్ డాక్యుమెంట్ 10-సూత్రాల మార్గదర్శకాల ప్రకారం

సున్నా పేదరికం , నైపుణ్యం & ఉపాధి , జనాభా నిర్వహణ & మానవ వనరుల అభివృద్ధి , నీటి భద్రత , రైతు-అగ్రి టెక్ , గ్లోబల్-బెస్ట్ లాజిస్టిక్స్ , ఖర్చు ఆప్టిమైజేషన్ - శక్తి & ఇంధనం , ఉత్పత్తి పరిపూర్ణత , స్వచ్ఛ ఆంధ్ర , డీప్ టెక్ వంటి అనేక అంశాల ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో పేదరిక నిర్మూలన కోసం జీరో పావర్టీ సూత్రంలో భాగంగా జీరో పావర్టీ పీ4 పాలసీని ప్రారంభించడం జరిగింది.

జిల్లా స్థాయి కార్యకలాపాలు , కార్యాచరణ, సమన్వయ శాఖల భాగస్వామ్యం తో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు అనుసరించి సర్వే నిర్వహించాలన్నారు. సర్వే ను ఫిబ్రవరి 7 నుండి 22 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సభల నిర్వహణ, ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు , కార్యశాల నిర్వహణ చేపట్టాలని సూచించారు. ఇందుకు సంబంధించి ఎన్యూమారేటర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్ చేతన్ గార్గ్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఎల్ . అప్పలకొండ, డీపీఆర్వో ఐ కాశయ్య, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీవణిధర్ రామన్, సహాయ సంచాలకులు పి . ప్రదీప్ కుమార్, డిఆర్డి ఏ పీడీ ఎన్వీవీఎస్ మూర్తి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి వి . శాంతమణి, డిఎల్ డివో పి వీణా దేవి, జిల్లా పాఠశాల విద్యా అధికారి కే వాసు దేవరావు, డివిజనల్ పీఆర్వో ఎం.లక్ష్మణాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

జెఎన్టీయుకెలో రిటైర్డ్ ఎంప్లాయిస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం

కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్టీయుకె ప్రాంగణంలో గురువారం ఉదయం యూనివర్శిటీ రిటైర్డ్ ఎంప్లాయిస్ (టీచింగ్ & నాన్ టీచింగ్) అసోసియేషన్ కార్యాలయంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ. కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేయగా అతిథిగా ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ. వి.రవీంద్రనాథ్ విచ్చేశారు. కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షులు డా.పి.విజయ కుమార్ అధ్యక్షత వహించగా జాయింట్ సెక్రటరీ పి.రామారావు అతిథులకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ. కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ మాట్లాడుతూ యూని వర్శిటీ అభివృద్ధిలో రిటైర్డ్ ఉద్యోగుల పాత్ర మరువలేనిదన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు అందరూ పరస్పరం సహకరించుకుని స్నేహ పూర్వక వాతావరణంలో తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అనంతరం రిటైర్డ్ అధ్యాపకులను, నాన్ టీచింగ్ ఉద్యోగులను ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ. కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ శాలువాతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో భాగంగా విందు ఏర్పాటుచేసిన ప్రొ. వి.వి.గంగాధర శాస్త్రి ని అధికారులు, టీచింగ్ & నాన్ టీచింగ్ రిటైర్డ్ ఉద్యోగులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కారక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డా.జి.రఘురామ్, ఉపాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర రావు, ట్రెజరర్ ఎం.వీరన్న, సెక్రటరీ సిహెచ్.వెంకట్రావు, జాయింట్ సెక్రటరీ పి.రామారావు, టీచింగ్ & నాన్ టీచింగ్ సిబ్బంది, రిటైర్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 17న ఇర్రిపాకలో శ్రీశ్రీశ్రీ శివకేశవ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం శరవేగంగా కొనసాగుతున్న పనులు

పనులు పరిశీలించిన
టిటిడి బోర్డు మెంబర్ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట, మేజర్ న్యూస్ : జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలోని ఏలేరు నదీ తీరాన వేంచేసి ఉన్న శ్రీ క్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి, శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి కొలువైన శివ కేశవుల ఆలయం వద్ద ఫిబ్రవరి 12వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహించే శ్రీ శ్రీ శ్రీ శివ కేశవ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. గురువారం పండితులతో కలిసి టీటీడీ బోర్డు నెంబర్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఇదే నెలలోనిర్వహించిన కోటి పార్థేవ శివలింగాల మహా రుద్రాభిషేకం నిర్వహించి ఏలేరు నది లో నిక్షిప్తం చేసిన ప్రదేశంలో శ్రీశ్రీశ్రీ శివకేశవల ప్రతిష్ట మహోత్సవం ఫిబ్రవరి 12వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని 17వ తేదీ ఉదయం 11: 55 నిమిషాలకు ప్రతిష్ట మహోత్సవం జరుగుతుందని ఈ కార్యక్రమానికి భక్తులందరూ విచ్చేసి శివ కేశవులను దర్శించుకుని తరిస్తారని అన్నారు. ముఖ్యంగా ప్రాచీన ఇతిహాసాలలో శివుడు కేశవుడు ఒకే స్థలంలో ఉండి భక్తులను ఆశీర్వదిస్తే ఆ ప్రాంతమంతా సుభిక్షంగా ఉంటుందని ప్రగాఢ నమ్మకంతో భక్తులు విశ్వసిస్తారని ఈ ప్రాంతంలో శివ కేశవులను ప్రతిష్టిస్తున్నామని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాణింగపల్లి సత్య పవన్ కుమార్ ఆచార్యులు, నిరంజన ఆచార్యులు, కామేశ్వర శర్మ, బో దిరెడ్ల సుబ్బారావు, మండపాక అప్పన్న దొర, కాంద్రు శ్రీనివాసరావు, ఫణీంద్ర, గోవింద్,గద్దె నాని,కానూరి కాసులు, నామసాని త్రాసు పాల్గొన్నారు.

యూరాలజీ సమస్యలపై అవగాహన సదస్సు

జగ్గంపేట, మేజర్ న్యూస్ : కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పి.ఎం.పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) కాకినాడ జిల్లా జగ్గంపేట గండేపల్లి మండలాల ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు నూరుద్దీన్ బాషా అధ్యక్షత న గురువారం జగ్గంపేట ఎమ్మార్వో ఆఫీస్ వెనుక షాదీఖానాలో కాకినాడ వారి మౌర్య హాస్పిటల్ ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ పుల్ల ప్రసాద్ ఎంబిబిఎస్ ఎం ఎస్ ఎం సి హెచ్ యూరాలజీ సమస్యలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ రెండు మండలాల పీఎంపీ సభ్యులు ప్రాథమిక వైద్యము చేసుకోవాలని, గ్రామాల్లో ఎంతమంది సభ్యులు ఉన్నారు, ఒక్కొక్క గ్రామానికి ఎంతమంది ఉన్నారు, వాళ్ళు ఏ సంఘంలో ఉన్నారు అని ఆరా తీసారు. ప్రతి పీఎంపీ ప్రతి సంవత్సరం సంఘానికి రెన్యువల్స్ కట్టుకొని సంఘానికి కట్టుబడి అందరూ ఒక కుటుంబ సభ్యులుగా ఉండాలని సూచించారు. మీ పరిధిలో ప్రాథమిక వైద్యం చేసుకుని రోడ్లమీద యాక్సిడెంట్లు అయినటువంటి కేసులు ఏమైనా ఉంటే ఫస్ట్ ఎయిడ్ చేయవలెనని అన్నారు. మీ రెండు మండలాల్లో 50 మంది సభ్యులు ఉన్నట్టు తెలిసినదే కానీ ఈ రోజున 30 మంది వచ్చారు. మిగతా సభ్యులు కూడా వచ్చి ప్రతినెల మీ మీటింగ్లకు హాజరుకావాలని అలాగే గ్రామాల్లో ఉన్న పీఎంపీ సభ్యులు రెన్యూవల్స్ పూర్తిచేసుకుని మీ పేర్లు బయోడేటా అంతా నాకు 15 రోజుల్లో అందజేయవలెనని తెలిపారు. అలాగే ప్రతి సభ్యుడు పోస్టుఆఫీస్ లో జీవిత బీమా చెల్లిస్తే 10 లక్షల బీమా మీ కుటుంబీకులకు ఆసరా ఉంటుందని అలాగే ప్రతి మీటింగ్ కి ఒక క్వాలిఫైడ్ డాక్టర్ గారిని తప్పించుకొని వారి దగ్గర ట్రైనింగ్ తీసుకుని కొత్త కొత్త విషయాలు కొత్త కొత్త మందులు ఏమైనా ఉంటే తెలుసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ రఘునందన్,సభ్యులు నాగరాజు, రమణ,సుబ్బారావు, ఎస్కే వలీషా, ఎ సత్యనారాయణ, వీవీఎస్ మూర్తి, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో ఒక మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేయాలి

- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి
- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ అవుట్ లేకుండా హేతుబద్ధతతో కూడిన విధానంలో ప్రతి గ్రామంలో మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ పీ ప్రశాంతి స్పష్టం చేశారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం కొవ్వూరు డివిజన్, మధ్యాహ్నం రాజమండ్రి విద్యా శాఖ సమీక్షలో భాగంగా మండల పాఠశాల విద్యా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, మండల అభివృద్ధి అధికారులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ అవుట్ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి విద్య కోసం ఏకీకృత జిల్లా సమాచార వ్యవస్థ డేటా, ఫిజికల్ వెరిఫికేషన్ డేటా ఆధారంగా విద్యార్థి వారీగా డేటా ను అనాలసిస్ చెయ్యాలన్నారు. ఏ ఒక్క విద్యార్థి డ్రాప్ అవుట్ కాకుండా చర్యలు తీసుకోవడంలో గ్రామ స్థాయిలో అంగన్వాడీ కేంద్రాలతో ఫౌండేషన్ స్కూల్స్ అనుసంధానం చేయడం వల్ల అప్ గ్రేడ్ చేయడం, తద్వారా అదనపు బోధన సిబ్బంది అందుబాటులోకి రావడం సాధ్యం అవుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో ఒక మోడల్ ప్రైమరీ పబ్లిక్ స్కూల్ ప్రతిపాదన అమలు చేయాలని, ఇందుకు సంబంధించి క్షేత్ర స్థాయిలో విద్యార్థులు సంఖ్య ఆధారంగా చొరవ తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఎం వి ఈ వో పాఠశాల సందర్శన చెయ్యాలని, ఎంపీడీవో , మండల ప్రత్యేక అధికారులు కూడా డ్రాప్ అవుట్ అయిన విద్యార్థుల ఇండ్లకు వెళ్లి అవగాహన క